సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 29, డిసెంబర్ 2024 పేజీలు - 8




# జిల్లాలో తగ్గిన నేరాలు

## మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

## నేర రైతు జిల్లాగా నల్లగొండ

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లాలో హత్య నేరాలను తగ్గించి మాదకద్రవ్య నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీసు వ్యవస్థ పని చేస్తుందని ఎస్పీ శరత్ చంద్ర పవర్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. జిల్లాలో బందిపోటు దోపిడి, హత్య రాజకీయాలు తగ్గించడంలో పోలీసులు నిరంతరం నిఘా ఏర్పాటు చేశారన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా నిందితులపై 24 గంటల నిఘా ఉంచడానికి యాప్‌ను తయారు చేశామని అదేవిధంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న అన్ని ట్రయాల్ కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషి చేశామన్నారు. వేధింపుల మరణాలు వేధింపు ఆత్మహత్యలు మానభంగాలు అపహరణ వేధింపుల కేసు వంటి 655వాటిని నివారించే విధంగా మిగతా 2లో

# రాష్ట్రాభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కంకణబద్ధులై పని చేయాలి

## గుత్తా సుఖేందర్ రెడ్డి, చైర్మన్ తెలంగాణ శాసన మండలి



నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో, విద్యా వ్యవస్థను ముందుకు తీసుకువెళ్లడంలో, రాష్ట్రాలు అభివృద్ధి చెందడంలో ఉపాధ్యాయుల యొక్క పాత్రనే కీలకమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కంకణ బద్ధులై ఉండాలన్నారు, పేదరికనిర్మూలన ఒక్క విద్యాభివృద్ధి ద్వారనే సాధ్యమవుతుందన్నారు. కుటుంబంలో ఒక వ్యక్తి మంచిగా చదువుకుంటే, ఆ కుటుంబంలోని మిగతా వాళ్ళందరూ కూడా ఆ వైపు ప్రయాణం చేసేటటువంటి సందర్భము ఉంటుందని వివరించారు. తెలంగాణలో దాదాపు 26 వేల పాఠశాలలు ఉన్నాయని, దాదాపు ఒక లక్ష ఇరవై అయిదు వేలకు పైగా ఉపాధ్యాయులు ఉన్నరని కాని సంవత్సరానికి, సంవత్సరానికి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారి సంఖ్య గణనీయంగా తగ్గుతుందని , ఇది చాలా సిరియస్‌గా తీసుకొవాల్సిన విషయని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు విద్యార్థుల సంఖ్య తగ్గుతుందనే అంశంపై మనమందరం ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అది ప్రభుత్వ లోపమా లేక నిర్వహణ లోపమా, అని ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారుల కొరత కావచ్చు, మండల విద్యాధికారుల కొరత కావచ్చు, ఉన్నవారు సరియైన బాధ్యతలు నిర్వహించకపోవడం కావచ్చు., ప్రభుత్వం సరైన విధంగా శ్రద్ధ చూపకపోవడం కావచ్చు. రకరకాల కారణాల వల్ల డ్రాప్ అవుట్స్ సంఖ్యా రోజురోజుకు పెరుగుతుందని దిన్ని ఏ విధంగా తగ్గించగలుగుతామనే అంశంపై చర్చించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం డీఎస్సీ ద్వారా 10వేల పైచిలుకు ఉపాధ్యాయుల నియామకం చేసిందని అదే విధంగా మోడల్ స్కూల్స్ లో కూడా మరో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, అలాగే చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు ఇచ్చి, స్పౌస్ కోటాలో బదిలిలను కూడా చేయడం జరిదిందన్నారు. ఇవే కాకుండా ఇంకా పలు ఉపాధ్యాయుల సమస్యలు సర్కార్ దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటన్నింటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించి విద్యార్థుల, రాష్ట్ర భవిష్యత్తు కోసం మరింత బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కొరారు. గత ఏడాది కాలంలో ఈ ప్రభుత్వం ఉపాధ్యాయుల కోసం చేయవలసిన కార్యక్రమాలను అన్నింటిని దాదాపుగా పూర్తిచేసిందన్నారు. డిఎలు, పిఆర్‌సి ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం పేద విద్యార్థులకు కోసం డైట్ చార్జీలను, కాస్మోటిక్ చార్జీలను గతంలో ఎన్నడు లేని విధంగా 40 శాతం వరకు పెంచడం జరిగిందని ఇలా ప్రభుత్వం చేయగలిగినంతగా చేస్తుందని అయినా ఇంక చాలా సమస్యలు వ్యవస్థలో కనిపిస్తున్నాయని వీటన్నింటినీ అంచలంచలుగా పరిష్కరించవలసిన అవసరం, బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అందుకోసం ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నరని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వాన్ని నిందిచడం కరెక్టు కాదన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దృశ్య శ్రవణ విద్య లాంటి పథకాల కోసం టీవీలను, టేప్ రికార్డులు లాంటి వాటిని పంపిణీ చేస్తే, కొంతకాలం తర్వాత అవి కనిపించే పరిస్థితి లేదు. అంటే భద్రత, బాధ్యత లేకుండా మిగతా 2లో



# పారిశుద్ధ్యం, తాగునీటి పై పర్యవేక్షణ చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

మండల పంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీటిపై పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో పారిశుద్ధ్యం, తాగు నీరు, తదితర అంశాలపై ఎంపిఓలతో సమీక్షించారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. గ్రామం తో పాటు, అన్ని ప్రభుత్వ సంస్థల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని చెప్పారు. ప్రతిరోజు శానిటేషన్, తాగునీటిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ రెండు అంశాలతో పాటు, గ్రామాలలో తప్పనిసరిగా చేయాల్సిన పనులను తూ.చా తప్పకుండా చేయాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎంపీ ఓలు విధులకు గైర్హాజరు కావద్దని, ఒకవేళ గైర్హాజరైనట్లయితే వారి సర్వీస్ ను డైస్ నాన్ కింద పరిగణిస్తామన్నారు. గ్రామంలోచేపట్టే అన్ని పనులు నాణ్యతతో ఉండాలని చెప్పారు. డివిజనల్ పంచాయతీ అధికారులు వారి పరిధిలో గ్రామ పంచాయతీలకు సంబంధించి పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా మిగతా 2లో

## సమయ పాలన పాటించి

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు

భువనగిరి, మేజర్‌న్యూస్ : వైద్య అధికారులు సమయపాలన పాటించి, వివిధ రకాల బాధల సమస్యలతో వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించి, విధులపై నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వపరంగా కఠినంగా చర్యలు ఉంటాయని, జిల్లా కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు. శనివారం భువనగిరి పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది విధులకు రాకుండా గైర్ హాజరు అయ్యారని ఆరా తీశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఓ.పి రిజిస్టర్‌ను పరిశీలించి, ఈరోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు.ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిగతా 2లో



## జిల్లాలోని అన్ని జాతీయ రహదారుల పై

# సైన్ బోర్డులు ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్ న్యూస్ : జిల్లాలోని అన్ని జాతీయ రహదారులపై సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులకు సూచించారు. శనివారం వెబేక్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోడ్ల భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత నెలలో జరిగిన సమావేశంలో జిల్లాలోని అన్ని జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్‌స్పాట్స్‌పై తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ మాట్లాడుతూ పిల్లలమర్రి నుండి ఈనాడు ఆఫీసు వరకు బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే 22 లోకేషన్స్‌లో సైన్‌బోర్డులు, డంబెల్ స్టిక్స్ ఏర్పాటు చేయవల్సి ఉంది కానీ 4 లోకేషన్స్‌లో మాత్రమే ఏర్పాటు చేశారన్నారు. మిగిలిన ప్రాంతాలలో త్వరగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఖమ్మం బైపాస్ సర్వీస్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్స్, ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని మిగతా 2లో

# జిల్లాలో తగ్గిన నేరాలు

(మొదటిపేజీ తరువాయి)

పనిచేశామన్నారు. మహిళల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన షీ టీమ్స్ నల్గొండ జిల్లాలో సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. జిల్లాలో మూడు సబ్ డివిజన్ ల వారిగా ప్రతి సబ్ డివిజన్లో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారి నేతృత్వంలో ఒక్కో షీ టీం ఏర్పాటు చేసి పనిచేస్తుందన్నారు. ఈ షీ టీం సభ్యులు మహిళలపై నేరాలను అరికట్టడానికి, ఈవ్ టీజింగ్ అరికట్టడానికి జనం రద్దీగాఉన్న ప్రాంతాలలో కళాశాలలు, ఆర్టీసీ బస్టాండ్లు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాలలో మఫ్టీ లో తిరుగుతూ కళాబృందాలతో జాగ్రత్తలపై 460 అవగాహన సదస్సులు నిర్వహించామని పేర్కొన్నారు. జిల్లాలో 550 దొంగతనాలు జరిగాయని అందుకుగాను ఐదు కోట్ల ప్రాపర్టీ రికవరీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం 613 ఎక్సైజ్ కేసులను నమోదు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీని అసరా చేసుకొని సైబర్ నేరగాల సమస్య అధికమైందని 135 సైబర్ నేరాలకు గాను 85 లక్షల 90 వేల 213 రూపాయలను రికవరీ చేసినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు 863 జరిగాయని అదేవిధంగా మోటార్ వెహికల్ కేసులు నమోదు చేసి 4, 87,19,550లను వసూలు చేశామని అదేవిధంగా 6650 డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా డీడీలు కట్టామన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నగదు, బంగారం, లిక్కర్ 15,50,68,766 రూపాయలను పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి గంజాయి ఇతర మాదకద్రవ్యాలు రవాణా సరఫరా కాకుండా 24 గంటలు మెగా పెడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ఒక అధికారికి ఒక్కో మండలాన్ని దత్తత తీసుకునే విధంగా నల్గొండ ఎస్పీ నల్లగొండ మండలాన్ని, అడిషనల్ ఎస్పీ వేములపల్లి మండలాన్ని, నల్గొండ డిఎస్పి కేతపల్లి మండలాన్ని, మిర్యాలగూడ డి.ఎస్.పి మిర్యాలగూడ మండలం, దేవరకొండ డి.ఎస్.పి చింతపల్లి మండలాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో నేర రైతు జిల్లాగా తీర్చిదిద్దడానికి అర్ధరాత్రి రోడ్లమీద ఇష్టానుసారంగా బైకులపై ఆవారాగా తిరుగుతూ ఇబ్బందులకు గురి చేసేవారు, తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. 5630 మంది వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాముల నాయక్, నల్గొండ డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి, దేవరకొండ డిఎస్పి గిరిబాబు, ఎల్ బి డిఎస్పి జి.రమేష్, డిసిఆర్బి డిఎస్పి సైదా నాయక్, సిఐ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కంకణబద్ధులై పని చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పోయిందనే విషయం ఉదహరణగా వివరించారు. ఉద్యమాల జిల్లాగా పేరు పొందిన నల్లగొండ జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 66.6% మాత్రమే ఉందనే విషయాన్ని గుర్తు చేస్తు ,నేరేడు గొమ్ము , డిండి లాంటి ప్రాంతాలలో అక్షరాశ్యత మరీ తక్కువగా 44% మాత్రమే ఉండడం శోచనీయమన్నారు. మారు మూల ప్రాంతలకు వెళ్లి పనిచేయాడానికి నేటి ఉద్యోగులు అసక్తిని చూపడంలేదన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో దేవరకొండ మండల పరిషత్ సభలకు హాజరైతే 228 పోస్టులకు 148 పోస్టులు ఖాళీలుగా ఉన్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతునే ఉండెవారని చెప్పారు. యూ టిఎఫ్ ఉపాధ్యాయ సంస్థలో ఉన్న ఉపాధ్యాయులు క్రమశిక్షణతో పని చేస్తారని నమ్మకం ఉందని, విద్యా వ్యవస్థ భవిష్యత్తుతో పాటు మన విద్యార్థుల భవిష్యత్తు మనపైనే ఆధారపడి ఉందని మనం గుర్తించాలని సూచించారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ మీద ఒక పుస్తకం రచించి శాసనమండలిలో సభ్యులందరికీ, ప్రభుత్వానికి కూడా అందించారని అలాగే సమస్యల పరిష్కారానికి ఏ విధంగా ప్రభుత్వం ముందడుగు వేయాలని సూచనలు సైతం ఆయన ఆ పుస్తకంలో సూచించారని త్వరలోనే ఆ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పైన నర్సిరెడ్డి గణాంకాలతో సహా సభలో ప్రస్తావిస్తారని ఆయన్ని అభినందించారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి లాంటివారని చట్టసభలకు ఎన్నుకొవాడం చాలా అవసరమని తెలిపారు. ఏ పార్టీలతో సంబంధం లేని పదవిలో ఉన్నందున ఈ విషయంలో ప్రస్తావిస్తున్నానని స్పష్టతను ఇచ్చారు. రాష్ట్రంలో దాదాపు 5000 నుండి 6 వేల పాఠశాలలు మూతపడుతున్నాయని అలా జరగకుండా చూడల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు.

# పారిశుద్ధ్యం, తాగునీటి పై పర్యవేక్షణ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్ని అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, జిల్లా స్థాయి వరకు సమస్యలు తీసుకురావద్దని చెప్పారు. గ్రామపంచాయతీలలో జనవరి 15 లోగా పన్నువసూళ్లను పూర్తి చేయాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 31 నాటికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి మురళి, హౌసింగ్ పీడీ రాజకుమార్, ఎంపీఓలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

### జిల్లాలో రైతులకు సరిపడా

# అందుబాటులో కాంప్లెక్స్ ఎరువులు యూరియా

**– రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు**

**– జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి**



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లాలో యాసంగి పంటకు రైతులకు కాంప్లెక్స్ ఎరువులు, యూరియా సరిపడా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ గోదామును ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఇప్పటికే కాంప్లెక్స్ ఎరువులు సొసైటీలకు చేరాయని,రైతులు ఎవ్వరూ ఇబ్బందులు పడవ ద్దన్నారు. రైతులు ఎరువులను సొసైటీల ద్వారా కొనుగోలు చేస్తే మార్కెట్ ధరకు అందిస్తారన్నారు. లావు, సన్న రకం యూరియాలో నత్రజని సమానంగా ఉంటుందని, ఈ రెండింటిల్లోను ఏ యూరియా ఉన్న ఫలితం ఒకే రకంగా ఉంటుందన్నారు. నానో యూరియా, నానో డిఏపి కూడా అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని కూడ వాడవచ్చన్నారు. యూరియా కొరత ఉందని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. మిర్యాలగూడ నుండి జిల్లాకు యూరియా సరఫరా అవుతుందని, నాలుగు,ఐదు రకాల కంపెనీల యూరియా కూడా సొసైటీల ద్వారా అందుతుందన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అన్నెం శౌరెడ్డి, ఏడిఏ రవికుమార్, ఏవో స్వర్ణ, సంఘ సీఈవో సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆసుపత్రిలో వార్డును పరిశీలించి చికిత్స పొందుతున్న పేషంట్లతో కలెక్టర్ మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్యం గురించి పేషెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వైద్యం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మంచి ఆహారం అందిస్తున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రత పాటించాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా మెరుగైన వైద్యం అందుతుందని, పేషెంట్లు ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్లి డబ్బులను వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, రాజారామ్, చిన్నా నాయక్, వైద్య అధికారులు అనిల్ కుమార్, కిరణ్, కరణ్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని జాతీయ రహదారుల పై సైన్ బోర్డులు ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఖమ్మం జాతీయ రహదారి అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి సూర్యాపేట ఎన్‌హెచ్ 365 బి అన్ని భద్రత చర్యలు ఒక నెల రోజులలో పూర్తి చేస్తామని డిఈ రాహుల్ తెలిపారు. అన్ని జాతీయ రహదారులపై తీసుకున్న భద్రత చర్యలకి సంబంధించిన వివరములను సమర్పించాలని సూచించారు. జనగాం క్రాస్ రోడ్డులో జరుగుతున్న పనుల వల్ల ప్రజలకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ డైవర్శన్ చేయాలని సూచించారు. కోదాడ జాతీయ రహదారి ఎన్‌హెచ్ 67 వద్ద గల అప్రోచ్ రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కోదాడ - మిర్యాలగూడ రోడ్డులో గోవిందాపురం వద్ద అలాగే మరికొన్ని మలుపుల వద్ద సైన్ బోర్డులు, లైటింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న అంతర్గత రోడ్ల మరమ్మత్తుల పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చేపట్టిన పనులపై నివేదిక అందజేయాలని కలెక్టర్ ఈఈ ఆర్ అండ్ బి సీతారామయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రాజు, ఆర్‌అండ్‌బి, ఎన్‌హెచ్‌ఐ, అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల భారీ ర్యాలీ




సూర్యాపేట, మేజర్‌న్యూస్ : విద్యాశాఖలోని సమగ్ర శిక్ష విభాగం నందు విధులు నిర్వహిస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెఏసి జిల్లా అధ్యక్షులు రాంపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు విద్యాశాఖలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కెజిబివిలలో, ప్రభుత్వ పాఠశాలల యందు తాము బోధన, బోధనేతర విభాగాలలో పనిచేస్తున్నామని చెప్పారు. అనేక సంవత్సరాల నుండి తాము అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా తమను రెగ్యూలర్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, రాంబాబు, గడ్డం శ్రీనివాస్, ఎస్‌కె సయ్యద్, శ్రీనివాస్, తేజస్వి, సునీతరాణి తదితరులు పాల్గొన్నారు.

### లక్ష డప్పులు వెయ్యి గొంతులు

# కళాకారుల కవాతు విజయవంతం చేయండి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : లక్ష డప్పులు వెయ్యి గొంతులు కళాకారుల కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, కళానాయకులు, సూర్యాపేట ఇంచార్జి గంటా బిక్షపతిలు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి చివ్వెంల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొంగల సతీష్ మాదిగ అధ్యక్షతన మండల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ పోరాటంలో 30 ఏండ్లుగా మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారని, ఎన్ని ప్రలోభాలు వచ్చినా కష్టాలు నష్టాలు వచ్చినా మాదిగ ఉపకులాలను ఏకం చేసి ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా పోరాడుతున్నారని తెలిపారు. ఆయనకు అండగా రాష్ట్రంలో ఉన్నటువంటి కళాకారులు కళానాయకుల కవాతుని హైదరాబాదులో ఫిబ్రవరి మూడున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికై పల్లె పల్లెన ఉన్నటువంటి ప్రతి మాదిగ బిడ్డ యుద్ధ నినాదమై డప్పు సంకనేసుకొని కాలికి గజ్జె కట్టి భుజాన గొంగడేసి మాదిగ శక్తిని తెలియజేయాల్సిన అవసరం ఉందని వివరించారు. సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి తీర్పుని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కళాకారుల మండల అధ్యక్షులుగా యాతాకుల రఘు, ప్రధాన కార్యదర్శిగా బుచ్చిబాబు, ఉపాధ్యక్షులుగా పడిదల కళ్యాణ్, సహాయ కార్యదర్శులుగా పడిదల వెంకటేష్, ఏర్పుల పృథ్వి, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్, కత్తుల రామకృష్ణ, గోగుల సైదులు, బల్గూరి చిన్నసోమయ్య, కలకొండ చిరంజీవి, పడిదెల సురేందర్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈదయ్య, కిరణ్, స్టాలిన్, లక్ష్మణ్, బుచ్చిబాబు, ఎమ్మార్పీఎస్ మండల కమిటి సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలం మక్కపల్లి గ్రామానికి చెందిన నేతాల కిరణ్ (14) ఇంటి మీద నుండి 11కేవీ విద్యుత్ లైన్ ఉంది. శనివారం ఉదయం బ్రష్ చేసుకుంటూ పొరపాటున చేయి తగిలి కరెంట్ షాక్‌తో మృతిచెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు రిజిస్టర్ చేయడం జరిగింది.

# సాగర్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

## ఒక్కరు మృతి, ఇరువురికి గాయాలు

## దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు









చింతపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులు దేవరకొండ వైజాగ్ కాలనీకి వెళ్లి తిరిగి వస్తుండగా శుక్రవారం రాత్రి పెట్రోలు అయిపోవడంతో రోడ్డు పక్కకు కారును నెట్టుతుండగా వెనుక నుంచి వచ్చిన అశోక్ లేలాండ్ దోస్త్ వాహనము ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇరువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం మండలంలోని మదనాపురం గ్రామ శివారులో జరిగింది. ఎస్ఐ. బి.యాదయ్య తెలిపిన ప్రకారం శుక్రవారం రాత్రి సాగర్ హైవే పై మదనాపురం గ్రామ శివారులో కారులో పెట్రోల్ అయిపోవడంతో కారు ఆగిపోగా కారు యొక్క ఇండికేటర్స్ వేసుకొని కార్తికేయ చరణ్, దీపక్ కారును వెనుక నుండి కారు నెట్టుతుండగా డ్రైవర్ కారును పక్కకు పెడదామని వెళ్తుండగా అదే సమయంలో అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం యొక్క డ్రైవర్ దుంప.రాములు తన వాహనాన్ని అతివేగంగా నడుపుకుంటూ వచ్చి అతని కారును వెనుక నుండి బలంగా గుద్దడంతో కారును నెట్టుతున్న వనం. కార్తికేయ యొక్క తలకు, ఇతర చోట్ల బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే చనిపోయినాడు. చరణ్, దీపక్‌లకు బలమైన గాయాలు కావడంతో వారిని చికిత్స గురించి మాల్ లైఫ్ స్టార్ ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ నీలకంటి చరణ్ కుమార్ తండ్రి పరమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.

# మెట్రిక్ స్కాలర్ షిప్స్‌లను దరఖాస్తు చేసుకోవాలి

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి జిల్లాలోని దివ్యాంగులైన విద్యార్థినీ, విద్యార్థులకు వారు చదువుతున్న కళాశాలలకు తెలియజేయునదేమనగా, తెలంగాణా ప్రభుత్వము వారు 2024-25 సంవత్సరమునకు గాను ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కై 1 నుండి 10వ తరగతి చదువుచున్న దివ్యాంగ విద్యార్థినీ, విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కై ఇంటర్,ఆపైన చదువుచున్న ఓసి దివ్యాంగ విద్యార్థులు రెన్యువల్ కొరకు,కొత్తగా స్కాలర్షిప్స్ కై ఈ క్రింద చూపబడిన వెబ్ సైట్ నందు తేదీ: 31.01.2025 వరకు నమోదు చేసుకొని అట్టి దరఖాస్తును కలెక్టరేట్ సముదాయము నందు గల జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ కార్యాలయము, యాదాద్రి భువనగిరి జిల్లా నందు సమర్పించవలసినదిగా జిల్లా సంక్షేమ అధికారి, కె.నర్సింహా రావు తెలియజేసినారు. https://tgepass.cgg.gov.in నందు నమోదు చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారులతో పారదర్శకంగా నిర్వహించాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారులతో పారదర్శకంగా నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల పరిధిలోని కరక్కాయలగూడెంలో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే గ్రామపంచాయతీ అధికారులు దగ్గరుండి సర్వే చేయాలని,గ్రామాలలో అనుభవం లేని వారితో సర్వే చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఖాళీ స్థలం ఉన్నవారందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, కొత్త రేషన్‌కార్డులు లేనివారికి కుటుంబంలో ఉన్న రేషన్‌కార్డునే ఆధారంగా తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నెట్టి వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యుడు చింత కుంట్ల సైదయ్య, చింతకుంట్ల వీరయ్య, పబ్బతి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటు



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : భారతదేశ మాజీ ప్రధాన మంత్రి దివంగత మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డిలు అన్నారు.దివంగత మన్మోహన్‌సింగ్ సంతాప దినాల కార్యక్రమంలో శనివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతి గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, రాజకీయ,ఆర్థిక రంగాలలో ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.సానుకూల ఆచోనలతో, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ఉన్నతస్థాయికి తీసుకవెళ్లడంతో మన్మోహన్‌సింగ్ పాత్ర మరువలేనిదన్నారు. కార్యక్రమంలో మండల, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సంకినేని చిలకమ్మా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్ న్యూస్ : మండల పరిధిలో తూర్పు గూడెం గ్రామానికి చెందిన సంకినేని చిలుకమ్మ ఇటీవల మరణించగా శనివారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ సంకినేని చిలుకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, మాజీ సర్పంచ్ శ్రీను, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# మండల కళాకారుల కమిటీ ఎన్నిక



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 3వ తేదీన హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల ప్రదర్శన కార్యక్రమంపై మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియోజవకర్గ ఎంఆర్‌పిఎస్ ఇంచార్జి బచ్చలకూరి ప్రసాద్ సూర్యాపేట జిల్లా కళాకారుల ఇంచార్జి కోట వీరస్వామి,మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు కణితి ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం మండల కళాకారుల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కళాకారుల కమిటీ అధ్యక్షునిగా చిలక యేసుమాదిగ, ఉపాధ్యక్షులుగా గొల్లపూడి యోహాన్‌మాదిగ, అధికార ప్రతినిధిగా పెదపంగు శ్రీనుమాదిగ, కార్యదర్శిగా చడపంగు మరియదాసు, మహిళా మండల అధ్యక్షురాలుగా పోయిల తేరోజమ్మలను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు చింతిరాల బాలచంద్రుడు,రమేష్ ,పెదపంగు శ్రీనివాస్, ఆరోన్,ప్రకాష్,కటికల విజయ్, రామారావు, కోటి, కృష్ణ, యోహాన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం బడులను బలోపేతం చేయాలి

## నగేష్ రావు, మురళి

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభలకు కొత్తగా వచ్చిన ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు దేశంలో పాలకులు అనుసరిస్తున్న అసంబద్ధమైన విధానాల వలన తీవ్రమైన సమాజంలో అంతరాలు పెరుగుతున్నాయన్నారు. దేశంలో బడా పెట్టుబడిదారుల ఆదాయాలు భారీగా పెరుగుతున్న కానీ వారి నుండి తక్కువ కార్పొరేట్ టాక్స్ వసూలు చేస్తూ ఉన్నారు. కానీ మధ్యతరగతి ఉద్యోగుల నుండి వసూలు చేసే పన్ను అధికంగా ఉంటుంది. అదే సమయంలో బడా పెట్టుబడిదారులకు అధిక పన్ను రాయతీస్తున్నారు. అలా కాకుండా మధ్యతరగతి వారికి పన్ను రాయితీ ఇవ్వడం ద్వారా దేశంలో ఎకనామి పెరిగి డబ్బు మార్కెట్లో చాలామంది అవుతుందని, అలా కాకుండా పెట్టుబడిదారులకు రాయితీ ఇవ్వడం ద్వారా వేల కోట్ల రూపాయలు ఒకే వ్యక్తి దగ్గర పోవు చేయబడి దేశంలో పెద్ద ఎత్తున ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు 10 శాతం పన్ను రాయటం ద్వారా 1,80,000 కోట్ల రూపాయలు వారికి పోగుబడ్డాయి, కానీ దేశంలో అన్ని పాఠశాలలో విద్యార్థులు అల్పాహారం అందించేందుకు అయ్యే ఖర్చు కేవలం 4000 కోట్లు ఇవి ఖర్చు పెట్టడానికి మాత్రం ఎన్ఇపి 2020లో వెనుకకు తీసుకోవడం జరిగింది. దేశంలో 22 కోట్ల మంది దినసరి వేతనం కేవలం 375 రూపాయలు కాగా పారిశ్రామికవేత్త గౌతమ్ ఆదాని ఒక్కరోజు వేతనం 1600 కోట్లు గా ఉందని తెలిపారు. సమాజాన్ని మార్చగలిగే శక్తి కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని అది కూడా అంకితభావంతో పనిచేసే టిఎస్ యుటిఎఫ్ కార్యకర్తలుని సాధ్యమవుతుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జేఎన్యూ ఎక్స్ ప్రెసిడెంట్ ఆయుష్ గోష్ మాట్లాడుతూ అమలు చేయడం ద్వారా విద్యార్థులు కేవలం విద్యార్థులు సర్టిఫికెట్లు పొందే వ్యక్తులుగా మాత్రమే తయారు చేయబడతారని మన దేశ 75 సంవత్సరాల రాజ్యాంగం లక్షలాదిమంది విద్యార్థులను విద్యావంతం చేయడానికి ఉపయోగపడేదిగా విద్య మాత్రమేనని రాజ్యాంగం ప్రకారం అందరికీ ఉచిత నాణ్యమైన విద్య అందాలంటే అది ప్రభుత్వ విద్యా రంగంలో మాత్రమే సాధ్యమని విద్య హక్కు చట్టం ప్రకారం ఆరు నుంచి 14 సంవత్సరాల విద్యార్థులు అందరికీ విద్య తప్పనిసరిగా అందించాలి నేను పాఠశాల విద్యార్థి దశలో ఉన్నప్పుడు కేవలం ప్రైవేట్ పాఠశాలలు మాత్రమే మంచి విద్య అందుతుందని ప్రచారం ద్వారా పుట్టగొడుగుల్లా ప్రైవేటు విద్యాసంస్థలు పుట్టుకొచ్చాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా రంగం నుండి తప్పుకోవడానికి ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దేశవ్యాప్తంగా విద్యను కేంద్రీకృతం చేయడం కొరకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఇపి 2020 ద్వారా రాష్ట్రాల విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని తెలియజేశారు.




# అయ్యప్ప సన్నిధానంలో స్వాములకు అన్నప్రసాదం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ శబరికొండ మణికంఠ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. గోడకొండ్ల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పడకండి. శివ స్వాములకు అన్న ప్రసాదం పెట్టారు. అయ్యప్పకు నైవేద్యం పెట్టి, స్వాములు శరణు ఘోష చెప్పిన తర్వాత బిక్ష చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు స్వాములు ఇడుకుల్ల భరత్, పుప్పాల. వెంకటేశ్వర్లు, మల్లోజు గణేష్, పాలకుర్ల. కృష్ణ, మల్లోజు కిరణ్, అక్రమ్, కోటి, న్యూ భారత్ హోటల్ లక్ష్మణ్, వినీత్, కిరణ్, క్రాంతి తదితరులు ఉన్నారు అదేవిధంగా అయ్యప్ప స్వాములకు ఆహ్వానం మేరకు గ్రామ పెద్దలు బిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ అంగిరేకుల విజయ గోవర్ధన్, లగ్గొని అశ్విని యాదయ్య, కుటుంబ సభ్యులు, మాస భాస్కర్, జంగయ్య, మల్లేష్, శ్రీనివాస్, వ్యాపారస్తులు ఇడుకుల్ల రాము తదితరులు ఉన్నారు, అయ్యప్పలకు అల్పాహారం కీర్తిశేషులు ఇడుకుల్ల ఎట్టయ్య కుమారులు గురుస్వామి భరత్, రాము, రామేశ్వరమ్మ వారి కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములకు సాయంత్రము అల్పాహారం ఏర్పాటు చేశారు.

# యాగమూర్తులకు హారతి ఇస్తున్న అర్చకుడు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న వి.వి.శ్రీనివాసరావు, ఐపిఎస్ అడిషనల్ డీజీపీ తెలంగాణ వీరికి ఆలయ ఈవో భాస్కర్ రావు దర్శన, ఆశీర్వాచనము ఏర్పాట్లు గావించి వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఈవో శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదము, స్వామివారి ఫోటో అందజేశారు.

# ధనుర్మాస ఉత్సవాలలో పాల్గొన్న మహిళలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవోపేతముగా నిర్వహిస్తున్నటువంటి ధనుర్మాస ఉత్సవములో భాగంగా శనివారం "పుళ్ళిన్ వాయ్ కీండానై ప్పొల్లా వరక్కనై..కళ్ళం తవిర్?ందు కలందేలోరెంబావాయ్" ఈ పాశురములో గోదాదేవి ఒక గోపిక కళ్ళను పొగుడుతూ నిద్ర నుండి మేల్కొలుపుతుంది. పక్షి శరీరమును ఆవహించిన భకాసురుని సంహరించిన శ్రీ కృష్ణుడిని, రావణ సంహారం చేసిన శ్రీ రాముడిని నామాలను పలుకుతూ తోటి వారందరూ వ్రత ప్రాంతానికి చేరారు. తామర లాంటి కనులు, లేడి వంటి చూపులు కలదానా! వ్రతం ఆచరించుటకు ఇది సరైన సమయం కనుక ఈ వ్రతం కొనసాగించుటకు సహకరించమని చెప్పి వారిలో కలుపుకొంటూంది గోదాదేవి. ఆండాళ్ దివ్య తిరువడిఘళే శరణం.

# బాధిత కుటుంబాలకు పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఇటీవల మరణించిన రంగు నర్సింలు, రామల్ల నరసయ్య,కోట్ల రామ చందర్, ఇటీవల హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రేగొండ రాంబాబు కుటుంబాలను శనివారం మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాయిని రాంచెంద్ర రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు,మండల జనరల్ సెక్రెటరీ ఎర్ర మల్లేష్, బబ్బురి సత్యనారాయణ, కాసుల లవన్ రెడ్డి, ఎగమాటి అంజిరెడ్డి, వేణు రెడ్డి, శిగ శ్రీనాథ్, గొర్ల రాజు, కొల కృష్ణ, గంగారపు ఆగయ్య,సామ రవీందర్ రెడ్డి, బండి సాయికుమార్, సాయి రెడ్డి కరుణాకర్ రెడ్డి, రామల్ల రాంచెందర్, క్యాసాగాళ్ల ఆంజనేయులు, కోట్ల నర్సయ్య, శాతం నర్సయ్య, రామల్ల అజయ్, కొల భద్రి, హరిచంద్ర రెడ్డి, శాతం రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ప్రగతికి సోపానం

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు



కోదాడ, మేజర్‌న్యూస్ : తేజ విద్యాలయలో గ్రంథాలయాల ప్రాముఖ్యత మీద శని వారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా గ్రంథాలయాల ఛైర్మన్ వంగవీటి రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ గ్రంధాలయాలు ప్రగతికి సోపానాలని పేర్కొన్నారు. విద్యార్థులకు గ్రంథాలయాల విశిష్టతను అతిథులు వివరించారు. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో భాగంగా "షీరోస్ " కార్యక్రమంలో పాల్గొన్న తేజ విద్యాలయ చిన్నారులు శ్రేష్ట, నిరంజన, సాయి విఘ్నతలు వంగవీటి రామారావు కు ప్రత్యేకంగా రూపొందించిన "షీరోస్" పుస్తకాన్ని అభిమానంతో అందించారు. ఒక మంచి సామాజిక కార్యక్రమంలో పాల్గొనేలా విద్యార్థులు ముందుకు రావడం సంతోషదాయకమని రామారావు కొనియాడారు. ఈ సందర్భంగా వంగవీటి రామారావును డైరెక్టర్ సోమిరెడ్డి శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. తేజ్ విద్యాలయ ప్రిన్సిపాల్ రమాదేవి, డైరెక్టర్ సోమిరెడ్డి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులుగా పోతుగంటి నాగేశ్వరరావు, నోముల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# సార్లు మా గాధలు పట్టించుకోండి




భువనగిరి, మేజర్‌న్యూస్ : రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని, మా గాదులను వినండి సారు అంటూ శనివారం 18వ రోజు సందర్భంగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె కలెక్టర్ కార్యాలయం ఎదుట మౌన దీక్షతో నిరసనలతో ప్రదర్శించారు. సమగ్ర ఉద్యోగుల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం న్యాయం కాదన్నారు. వెంటనే సమగ్ర ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి, ఉద్యోగాలను క్రమబద్దీకరిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాండరి, తిరుపతి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# జైలర్లతో ముఖాముఖి

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి సబ్ జైలులో శిక్షలు అనుభవిస్తున్న జైలర్లతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు శనివారం సందర్శించారు.జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖి జరిపి వారికి న్యాయ సహాయం అందచేత, వివిధ కేసులలో కోర్టుకు హాజరు తీరు,70 సంవత్సరాలు పైబడిన ఖైదీల కేసుల వివరాలు,జైలులో వారికి అందచేస్తున్న వసుతులు, జైలులో ఏర్పాటుచేసిన ప్రిసన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ వ్యవస్థ పనితీరు మొదలగు అంశాలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పటిష్టమైన విధులు నిర్వణపై తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులకు,ముఖ్య న్యాయ సహాయ న్యాయ వాది ఎస్.జైపాల్, సహాయ న్యాయ సహాయ న్యాయవాదులు ఎన్.రాజశేఖర్, ఎస్.సాయి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, నాగరాజులు ఉన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో బేటీ సమ్మాన్




నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నలగొండ శ్రీ రామ్ నగర్ కాలనీలో శ్రీ చైతన్య పాఠశాలలో బేటీ సమ్మాన్ ఆడపిల్లలను గౌరవించండి అనే కార్యక్రమం ఆడపిల్లల గౌరవం, భద్రత గురించి ప్ల కార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ విశ్వ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలకు మగవారితో సమానంగా చదువుతోపాటు ఉద్యోగం రాజకీయంగా అన్ని అన్ని రంగాలలో సమాన గౌరవం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, ప్రిన్సిపాల్ బోర్ర శేషుబాబు, డీన్ శేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

## దండేంపల్లి సత్తయ్య




నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించి, ప్రభుత్వం కార్మికులకు ఎన్నికలలోఇచ్చిన హామీని అమలుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికుల రెండో రోజు టోకెన్ సమ్మెలో భాగంగా నల్లగొండ ఎమ్మార్వో కార్యాలయం ముందు కార్మికులతో రెండో రోజు డిమాండ్స్ తో కూడిన ప్లకార్డ్స్ ప్రదర్శించి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల వేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉండడం వలన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన గ్రీన్ ఛానల్ ద్వారా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేయాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపాలిటీ తరహా వేతనాలు చెల్లించాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం వలన కార్మికులకు అవగాహన లేని పనులు చేయడం వలన అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు చనిపోయారని వారి కుటుంబాలు వీధిన పడిన పరిస్థితి దాపురించిందని, చనిపోయిన కార్మికులకు ఎలాంటి ప్రమాద బీమా సౌకర్యం లేనందున వెంటనే ప్రభుత్వము కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సి లో చేర్చాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ గా 5 లక్షల రూపాయలు చెల్లించాలని గ్రామపంచాయతీ ద్వారా రావలసిన సబ్బులు, బట్టలు, చెప్పులు, నూనెలు, కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను ఈ అసెంబ్లీ సమావేశాలలో చర్చించి పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున నిరవధిక సమ్మె చేయడానికి కూడా వెనకాడబోరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సోషల్ మీడియా జిల్లా బాధ్యులు ఇరిగి ఎల్లేష్, యూనియన్ మండల నాయకులు పొట్టపంగి సైదులు, బక్కతోళ్ళ రేణుక, బోగరి సైదులు, చింతకింది భద్రయ్య, కుడతాల లింగమ్మ, పోలే సుధాకర్, నాగమణి, శంకరయ్య, యాదగిరి, నరసింహ, మల్లయ్య, భీమయ్య, ప్రణయ్, కళ్యాణి, భాగ్యమ్మ, సైదమ్మ, శంకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల పట్ల

# సోయి లేకుండా వ్యవరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఇప్పటికైనా భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు



భువనగిరి, మేజర్‌న్యూస్ : తమ ఎన్నికల వాగ్దానంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన నేటికీ డబ్బులు ఇవ్వకుండా సోయి లేకుండా వ్యవహరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు విమర్శించారు. ఇప్పటికైనా భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి వెంటనే 12 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకట్ రాములు పాల్గొని మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబు కాడ ద్వారా వంద రోజులు పని చేసిన కుటుంబానికి 12 వేల రూపాయల స్కీముకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని కోరారు. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా అర్హత ఉన్న జాబు కార్డు దారులతోపాటు వలస కార్మికులకు, కూలి పని చేసుకుని బతికే పేదలందరిని అర్హులుగా ఎంపిక చేయాలని వారు సూచించారు. జాబు కార్డు ఆధారంగా లబ్ధిదారులను గుర్తిస్తామంటే చాలామందికి వివిధ కారణాల చేత జాబు కార్డు లేని పరిస్థితి ఉన్నదని దాని ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయడం అనేది సరైనది కాదని,ఈ ఆలోచనను ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పి గ్రామాలలో సభలు నిర్వహించి భూమిలేని ప్రతి కూలీని, పేదలను ఈ స్కీంకు ఎంపిక చేయాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కోసం పనిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత, గిరిజన, మహిళ, ఎన్జీవోలు వంటి సంఘాలతో ఉమ్మడి సమావేశము ప్రభుత్వం నిర్వహించి అభిప్రాయాలను తీసుకోవాలని వారు ప్రభుత్వానికి సూచించారు. దేశంలో వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి కనీస వేతనాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం కేరళ రాష్ట్రమని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కూడా అన్ని మున్సిపల్ పట్టణాల్లో అమలు చేస్తున్న రాష్ట్రం కూడా కేరళ రాష్ట్రమే అని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి తోపాటు అన్ని రంగాలను ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజలకు సేవ చేస్తున్న వామపక్ష ప్రభుత్వాన్ని మతోన్మాద కార్పొరేట్ శక్తుల అనుకూలమైన మోడీ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టాలని చూస్తుందని ఈ మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కేరళ వామపక్ష ప్రభుత్వానికి అండగా ప్రజా సంఘాలు, ప్రజాసామిక వాదులు, లౌకిక శక్తులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 12 వేల రూపాయల స్కీమ్ అమలు కోసం, మోడీ ప్రభుత్వం దళితులపై జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా, దళితవాడల అభివృద్ధి కోసం,చట్టాల అమలు కోసం, కూలీ రేట్ల పెంపు కోసం, భూమి పంపిణీ కోసం జనవరి 1 నుండి 30వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కూలీ వాడలలో, దళిత గిరిజన పేటలలో పర్యటనలు చేస్తామని దాని ఆధారంగా గుర్తించిన సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామని ఈ పోరాటాలను ప్రజలు, వ్యవసాయ కార్మికులు బలపరిచి జయప్రదం చేయాలని పిలుపునిచ్చినారు. జిల్లాలో ఆరేడు మండలాల్లో కొనసాగుతున్న భూపంపి నిషేధం ఎత్తి వేత కోసం కూడా పోరాటాన్ని కొనసాగిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికలలో మున్సిపల్ పట్టణాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభం ఇస్తామని చెప్పిన దాని ప్రకారం అమలు చేయాలని నర్సింహ కోరినారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల్ల పెంటయ్య, సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస్ చారి, సల్లూరి కుమార్ ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, పల్లెర్ల అంజయ్య జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, దొడ్డి బిక్షపతి, వల్లంబట్ల శ్రీనివాసరావు, మాన సాలయ్య, రాపోతు పద్మ, కేతావత్ లక్ష్మి, చింతకాయల నరసింహ, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కొండాపురం యాదగిరి, బొల్లెపల్లి కిషన్, కటికల రామచంద్రం, నాయకులు పొట్ట వెంకటయ్య, చారకొండ వెంకటేశ్వర్లు, పావనగంటి నగేష్, చెక్కిళ్ల ఉపేంద్ర, గాదే చంద్రయ్య, గడ్డం సుదర్శన్, వేముల లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఆపదలో సీఎం సహాయనిధి చేయూత

## - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఆపదలో సీఎం సహాయనిధి ఎంతో చేయూతని అందిస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. లక్కారంకి చెందిన ఎర్రం నరసింహ 33,000 రూ. పాశం నరసింహ 11,000 రూ. లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతోమంది నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కుతో ఆసరాగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కోహెడ సైదులు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు, యాదయ్య, నరసింహ, బాలరాజు నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్, కాలేజ్‌కు చెందిన విద్యార్థులు కబడ్డీలో ఆకుల పూజ, ఎయ్యాముల అంజలి, దాసారం రాధిక, బాణావత్ నితిన్‌లు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 28,29,30వ తేదీల్లో మహబూబ్నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. మోడల్ స్కూల్‌కు చెందిన లెక్కల మనస్విని, కుకుట్ల సిరి చందనలు ఈనెల 29 ,30,31, జనవరి 1,2 తేదీల్లో వరంగల్లో జరుగు కోకో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు. స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ శోభారాణి, అధ్యాపక బృందం అభినందించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## 16 సంవత్సరాల తర్వాత కలిసిన చిన్ననాటి విద్యార్థులు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలోని ఉద్యోగస్తుల విశ్రాంతిభవనంలో ప్రగతి మహావిద్యాలయం 2008 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు అందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను అనుభవాలు గుర్తుకు తెచ్చుకున్నారు. విద్య బోధించినటువంటి గురువులకు శాలువాలతో సన్మానం చేసి ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థులు 16 సంవత్సరాల తర్వాత అందరం కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు తెలుగు పండితులు రాజు, హిందీ పండితురాలు జమిల, వెంకటేశ్వర్లు, పిఇటి సైదులు, గౌస్, రామ్ రెడ్డి, జానీ. విద్యార్థులు పాతన బోయిన సురేష్, నాగరాజు, నరేష్ ,సిద్ధార్థ రెడ్డి, నాగేంద్రబాబు,విజయ, రాజ్ కుమార్, రాకేష్ రెడ్డి, లాలోజి

# పాండురంగారెడ్డికి ఘన సన్మానం



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియ మున్సిపాలిటీ వాస్తవ్యులు మోహన్ రావు గురుస్వామి వజ్ర తేజ రైస్ మిల్ అధినేత చిట్టిపోలు యాదగిరి హైదరాబాద్ కార్యాలయంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించటం జరిగినది. తదనంతరం శబరిమల అయ్యప్పస్వామి ప్రసాదం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వజ్రతేజ రైస్‌మిల్ అధినేత చిట్టిప్రోలు యాదగిరి, కాకునూరి వెంకటేశం, నులక వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబురావు అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు పార్థివ దేహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య గరిసె రవి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ నాయక్ బేలిదే నాగేశ్వర్ బత్తిని లింగయ్య సహదేవ్ కాసుల వెంకన్న కొండూరు సాయి బాతరాజు బాలనరసింహ రాములు నరసింహ స్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శబరిమలకు బయలుదేరిన ముద్దాపురం అయ్యప్ప స్వాములు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మండల పూజ మహోత్సవంలో భాగంగా శనివారం డింగిరి శేషాచార్యులు ఆధ్వర్యంలో హోమం, గణపతి పూజ కార్యక్రమాలు, పడిపూజ కనుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వాకిటి వెంకట్ రెడ్డి, మీసాల ముత్యాలు, జక్క వెంకట్ రెడ్డి, కందాటి నర్సిరెడ్డి, కందాటి నిఖిల్ రెడ్డి, సురేష్, మల్లేష్, రఘు తదితరులు శబరిమలకు బయలుదేరారు.

# విద్యార్థులకు సైకిళ్లు అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీలకు రోటరీ క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో 60 సైకిళ్లను శనివారం అందజేశారు.మండల విద్యాధికారి రాములు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ గవర్నర్ శ్రీరామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద విద్యార్థులకు చేయూతనివ్వాలనే లక్ష్యంతో మూడున్నర లక్షల విలువ చేసే సైకిల్లను అందజేసినట్లు వారు తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు కృషి చేయాలని విద్యార్థులను కోరారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చురకంటి పవన్ రెడ్డి మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదవానని గతంలో ఈ పాఠశాల అభివృద్ధికి కృషి చేశానని తన సహకారం ఎల్లపుడూ ఉంటుందని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు చేయూతనిస్తూ ఆదుకోవడం అభినందనీయమని ఎంఈఓ రాములనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, రోటరీ క్లబ్ చైర్మన్ బాలకోటిరెడ్డి, బూరెడ్డి సంజీవ్ రెడ్డి, రోటరీ క్లబ్ గవర్నర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఏఏపిసి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

## శనివారము ప్రత్యేక పూజలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : శనివారము శని ప్రయోదశి రావడంతో ప్రజలు వెంకటేశ్వర స్వామి కొండపైన అదేవిధంగా మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పోటెత్తారు. రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వేకువ జాము నుంచే శివయ్య ఒక ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. కొండపైన వెంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు చేశారు. లక్ష్మీదేవికి పద్మావతి దేవిని ప్రత్యేకంగా అలంకరించారు. పురోహితులు పాండియన్, భాస్కర్, వివిధ గ్రామాల భక్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని,దేశ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, దరిపెల్లి వీరన్న, భానాల సుదర్శన్ రెడ్డి, మల్లారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోల్క సైదులు యాదవ్, సేవాదళ్ మండల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పుల పాపయ్య, చురకంటి చంద్రారెడ్డి, అబ్బాస్ అలీ, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి, మద్ది లింగయ్య గౌడ్, సామ ఉపేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి అశోక్, కందుకూరి శ్రీకాంత్, సానబోయిన శంకర్,దండుగుల రవి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి పొందడానికి అర్హత పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు అందజేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఊరు నుండి బ్రతుకుతెరువు కొరకు పట్టణ ప్రాంతాలకు వెళ్లి నివసిస్తున్న ప్రజలంతా తమ గ్రామాలకు వచ్చి సర్వేలో తమ పేర్లను నమోదు చేసుకుని లబ్ధి పొందడానికి అర్హత పొందాలని కోరారు.ఈ ఆదివారం వరకే అవకాశం ఉన్నందున ప్రజలందరూ త్వరితగతిన ఊర్లకు వచ్చి సర్వే అధికారులకు సహకరించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధికి అర్హత పొందాలని సూచించారు.

# రేణుక ఎల్లమ్మను దర్శనం చేసుకున్న టీడీపీ నాయకులు

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు త్వరలో ముగింపు సందర్భంగా నల్లగొండ పట్టణ మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కనగల్ మండలంలోని ధర్వేశిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెదేపా నాయకులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ సభ్యత్వాన్ని కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, వారి వారి సభ్యత్వాలను రెన్యువల్ చేసుకుంటూ కొత్తవారిని చేర్పించుకోవాలని ఈ సభ్యత్వాల కార్యక్రమం నిర్విరామంగా కొనసాగాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కూరెళ్ళ విజయకుమార్, కంచనపల్లి క్రాంతి, శ్రీనివాస చారి, తిరుపతయ్య గౌడ్ పాల్గొన్నారు.




# సమాచార హక్కు చట్టంపై అవగాహన






హయత్ నగర్, మేజర్ న్యూస్ః కొత్త ఏడాదిలో దేశం, రాష్ట్రంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహించాలని కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. శనివారం ఆయన హయత్ నగర్ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సెక్రటరీ జనగర్ విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ పి. ధర్మరాజుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మరో రెండు రోజుల్లో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున గతంలోని అనుభవాలను గుర్తు చేస్తూ భవిష్యత్తు కార్యాచరణలో కొన్ని ముఖ్య అంశాలను మీడియా మిత్రులకు మరియు సహాయ సహకారాలు అందిస్తున్న శ్రేయోభిలాషులకు తెలియజేయాలని అనుకుంటున్నాను. సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ స్థాయిలో 2023లో తన కార్యకలాపాలను విస్తరించిన సందర్భంగా సమాచార హక్కు చట్టంపై జాతీయస్థాయిలో ప్రజల్లో అవగాహన కలిగించేందుకు, కార్యక్రమాలను అన్ని రాష్ట్రాలలో సదస్సులు ర్యాలీలు నిర్వహించామన్నారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకునే విధంగా చేయడానికి ఎన్నో అవగాహన సదస్సులు, ర్యాలీలు, చర్చలు నిర్వహించామని చెప్పారు. ఎన్నికల్లో అక్రమాలను నిరోధించడానికి సి-విజిల్ యాప్ వినియోగం పెంచడం, పెద్ద ఎత్తున అవగాహన కల్గించడం, రాష్ట్ర దేశ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరిగేందుకు జరిపిన కృషిని తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గుర్తించి అభినందించడం మాలో ఉత్సాహాన్ని మరింత పెంచింది. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా జాతీయ ఉత్తమ సమాచార కార్యకర్త అవార్డు రావడం ఉత్సాహాన్ని నింపిందన్నారు. మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు దోహదపడిందని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని గుర్తించి ఉభయ రాష్ట్రాల పుడమి రత్న అవార్డు అందజేయడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఇదే ఉత్సాహంతో నూతన సంవత్సరంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ఓటర్ల ను చైతన్యం చేసి , సరైన నిర్ణయం తీసుకునే విధంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కార్యక్రమాలు నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో ఇటీవల జరిగిన ఆహార కల్తీ సంఘటనలు నాలో ఆందోళన కలిగించాయి. నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి వాటి నిర్వహణలో మరింత మెరుగుపడేలా పర్యవేక్షణ చేసి తగినట్లుగా మా కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా కృషి చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ గా కల్వాలా హరికృష్ణ ముదిరాజ్ ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో హయత్నగర్ ఎంపీవో మధుసూదనచారి, హయత్నగర్ ఎస్సై సైదులు గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మెట్టు మధు, పల్లె శివాజీగౌడ్, నాగార్జున, యాదగిరి, యాకపాషా, పండు రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## డా.మామిడి హరిక్రిష్ణ 'ప్రపంచ కవిత' ఆవిష్కరణ





ముషీరాబాద్,మేజర్ న్యూస్ ః డా.వేదవ్యాస ఐఏఎస్ ఆధ్యాత్మిక గ్రంథాల స్టాల్ ఉంది. వేదవ్యాస సాహిత్యం అందుబాటులో ఉంది బుక్‌ఫెయిర్‌లో.హిప్నో కమలాకర్,పద్మాకమలాకర్ వ్యక్తిత్వవికాస పుస్తకాలు,వారు ప్రచురించిన బాలసాహిత్యం ఓ ప్రత్యేక స్టాల్లో దొరుకుతున్నాయి.జ్ఞానపీఠ గ్రహీతలు విశ్వనాథ సత్యనారాయణ (ప్రత్యేక స్టాల్), డా.సి.నారాయణరెడ్డి, డా.రావూరి భరద్వాజ సాహిత్యం ప్రజాశక్తి, విశాలాంధ్ర స్టాల్లో లభ్యమవుతున్నాయి.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ స్వీయ సంపాదకత్వంలో స్వరాజ్యం పబ్లికేషన్స్ నుండి 40మంది ప్రపంచ కవుల కవిత్వాన్ని ఆంగ్లం నుండి తెలుగులోకి అనువాదం చేసారు మామిడి హరిక్రిష్ణ. ఈపుస్తకం బుక్‌ఫెయిర్‌లో ఆవిష్కరింపబడింది.మూలకవితకు ఆంగ్ల అనువాదాన్ని తెలుగు అనువాదంతోపాటు ప్రచురించడం ఈ పుస్తకం ప్రత్యేకత.దీని వల్ల భాషాపరిశోధకులకు అనువాదకులకు ఎంతో ప్రయోజనకరమని డా.మామిడి పేర్కొన్నారు.అంతర్జాతీయ కవి ముఖచిత్రాన్ని పేజీనుండి ప్రచురించడమేగాక ఆ కవి సాహితీప్రతిభను కూడ సంక్షిప్తపరిచయాన్ని కూడా ఈపుస్తకంలో ప్రచురించారు. ఈ ప్రపంచకవిత ఓ దినపత్రికలో ఫీచర్‌గా ప్రచురింపబడింది. ప్రపంచకవితను బుక్‌ఫెయిర్‌లో విడుదల చేసారు మామిడి హరిక్రిష్ణ. ప్రపంచకవుల ఫోటోలను, మన భారతజ్ఞానపీఠాల సాహితీమూర్తుల ఫోటోలు, మన తెలుగుతేజోమూర్తుల ఫోటోలను బుక్‌ఫెయిర్‌లో పెద్ద ఫ్లెక్సీలతో ప్రద ర్శనకు పెట్టించారు డా.మామిడి . డా.ముదిగొండ శివప్రసాద్ చారిత్రిక రచనలు ఓ ప్రత్యేక స్టాల్లో అందుబాటులో ఉన్నాయి. పుస్తకప్రేమికలకు విందు పుస్తక ప్రదర్శన!

## ప్రభుత్వ భూములను కాపాడాల్సిన వారే కబ్జాలకు పాల్పడుతున్నారు : ఆకుల సతీష్




దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులే కబ్జాలకు పాల్పడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కాపాడు తామని హైడ్రా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు చెప్తున్న కూడా కాంగ్రెస్ నాయకులే ఈ విధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే.. చెప్పే మాటలకి చేతలకి పొంతనలేదని ఆకుల సతీష్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వే నెంబర్ 214, గాగిల్లపూర్, దుండిగల్ మండలంలో డబుల్ బెడ్ రూమ్ల నిర్మాణం ఇంకా పూర్తికాక 2018 నుంచి ఉండగా, ఈ నిర్మాణాల పక్కనే పక్క సర్వే నెంబర్ అంటూ దాదావు 1500 గజాల్లో ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని, డబుల్ బెడ్ రూమ్ లను ఆనుకొని పెద్ద గోడౌన్, కమర్షియల్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకుండా గత పది రోజులుగా పనులు జరుగుతున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ కబ్జా నిర్మాణం ప్రత్యక్షంగా పరోక్షంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసిన నాయకుడు చెప్పారని ఒక కాంగ్రెస్ నాయకుడు దర్జాగా నిర్మాణ పనులు చేస్తూ, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ లు ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూమి కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసుకుని ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.అధికారులు చర్యలు తీసుకోకుంటే హై డ్రాకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్..మెడల్స్ అందించిన లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బి విజయ్ రంగ, సైకం రేణుక రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: సేంట్ జార్జ స్కూల్ లో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కొత్తపేట జిల్లా 320-డి తరవున డిసెంబర్ ప్రపంచమాథమాటిక్స్ డే సందర్భంగా,శనివారం వ్యాస ఆటల పోటీలలో గెలుపొందిన ఉత్తమ ద్వితీయ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ బి విజయ్ రంగ, లయన్ సైకం రేణుక రెడ్డి జోన్ చైర్మన్, లయన్ మొహమ్మద్ ఇస్మాయిల్ పాఠశాల చైర్మన్ మొహమ్మద్ నయాజ్ పాల్గొని బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా లయన్ విజయ్ రంగ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవ లలో భాగంగా ప్రతి నెల జిల్లా గవర్నర్ లయన్ నగేష్ పంపటి ప్రోత్సాహముతో ఆరోగ్య శిభిరలు, మానసిక వ్యక్తిత్వ వికాస అవగాహనా కార్యక్రమాలు క్రీడల పోటీలు నిర్వహిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టత్మాకముగా తీసుకున్న మాదాకా ద్రవ్యల గురించి చెడు అలవాట్ల నుండి యువతను స్కిల్ డెవలప్మెంట్ సదస్సులు తమవంతు కృ ఎషి చేస్తామని చెప్పారు.

## డాక్టర్ పి మహేంద్ర రెడ్డికి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు - గవర్నర్ విష్ణు దేవ్ వర్మ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు 2024ని డాక్టర్ పి మహేందర్ రెడ్డికి 27 డిసెంబర్ 2024న తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ వైద్య వృత్తి మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్కు చేసిన సేవలకు గాను అందించారు.డాక్టర్ పి మహేందర్ రెడ్డి 1976లో హైదరాబాద్ నగరంలోని రద్దీగా ఉండే మరియు జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతంలో ప్రైవేట్ ఆసుపత్రిని స్థాపించడంలో మార్గదర్శకు డిగా తన వృత్తిని ప్రారంభించారు. చాలా తక్కువ సమయంలో ఆసుపత్రి పేరు కీర్తి అన్ని వ్యాధులకు ఇంటి రికార్డుగా మారింది. అతను తన అంకితభావం మరియు శ్రద్ధతో తన రోగులు మరియు కన్సల్టెంట్ల హృదయాలను గెలుచుకున్నాడు. అతని వృత్తిపరమైన సోదరభావం అతను రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్కు విశిష్టమైన సేవలను అందించగలిగాడు. ఆయన అన్ని పదవులను ఏకగ్రీవంగా నిర్వహించారు. అతను స్టేట్ ప్రైవేట్ హాస్పిటల్స్ ఆర్గనైజేషన్కు మార్గదర్శకుడు మరియు జాతీయ స్థాయిలో ప్రైవేట్ హాస్పిటల్స్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ను స్థాపించిన మొదటి వ్యక్తి. అతను ఆల్ ఇండియా ప్రైవేట్ హాస్పిటల్స్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ యొక్క ఆల్ ఇండియా ప్రెసిడెంట్గా కూడా పనిచేశాడు. డాక్టర్ పి మహేందర్ రెడ్డి డాక్టర్-పేషెంట్ స్థాయిలో మరియు డాక్టర్ ఇంట్రా గవర్నమెంట్ ఆఫ్ కోర్స్ డాక్టర్-పేషెంట్ స్థాయిలో వురాణ రచనలు చేశారు. ప్రో డాక్టర్ చట్టం కోసం చేసిన చర్యల ద్వారా వైద్యులపై దాడుల యుగం పరిష్కరించబడింది. రాష్ట్ర జాతీయ స్థాయిలో వైద్య రంగానికి మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్కు ఆయన చేసిన అపారమైన కృషి నేటి లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డుకు అర్హమైనది.

## పిల్లలతో సహా మహిళ అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: పిల్లలతో సహా మహిళ అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు రాజీవ్గృహకల్పలో నివాసం ఉంటున్న మహబూబ్ అలీఖాన్కు భార్యా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 22న మహబూబ్ పని కోసం బయటకు వెళ్లి 23న వచ్చి చూసే సరికి ఇంట్లో అతని భార్య సహజా బేగం, పిల్లలు సల్మాన్ ఖాన్, అఫ్రీన్ బేగం కనిపించలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు మహబూబ్‌అలీఖాన్ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

### ఉల్లాసంగా ఉత్సాహంగా..

## ఘనంగా స్ఫూర్తి పాఠశాల వార్షికోత్సవం..



జ్యోతి ప్రజ్వలను చేస్తున్న ప్రిన్సిపల్ రమేష్

విద్యార్థులు నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలు



కనగల్,మేజర్‌న్యూస్ః మండల కేంద్రమైన క నగల్ స్ఫూర్తి స్కూల్‌లో 14వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వేషదరణలో విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను పలువురిని ఆకట్టుకున్నాయి.అంతక ముందు ఎంఈవో పద్మ, ప్రిన్సిపల్ నక్కల రమేష్,అలివేలు జ్యోతి ప్రజ్వలను చేసి ప్రారంభించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

# సమగ్ర శిక్ష మాకే దీ రక్ష !

### - విద్యార్థి భవిష్యత్తుకి శిక్ష ! - మా టీచర్లు మాకు కావాలి

### - కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినుల ఆవేదన

### - మా పనులు చేయొద్దు మా పొట్ట కొట్టోద్దు ఉపాధ్యాయుల ఆందోళన

### - దివ్యాంగుల భవితపై నీలినీడలు



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మా టీచర్లు మాకు కావాలంటూ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న ఉపాధ్యాయినీలు గత 18 రోజులుగా నిర్వహిస్తున్న సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల ధర్నాలో పాల్గొంటున్నారు. విద్యార్థినులకు బోధనకు అంతరాయం కలగకుండా జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి చత్రునాయక్ మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తాత్కాలికంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు డిప్యూటే షన్ చేస్తూ తరగతులు నిర్వహించేలా చేస్తున్నామన్నారు.అయితే తమ టీచర్లు తమకు కావాలంటూ మెస్ వర్కర్లు, వాచెమెన్‌లు తప్ప తమను రాత్రి సమయాల్లో చేసుకోవడానికి క్లాస్ టీచర్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు.



**దివ్యాంగుల భవితపై నీలినీడలు**

వివిధ రకాల లోపాలతో జన్మించిన దివ్యాంగులకు తర్ఫీద్‌నిచ్చేందుకు ఏర్పాటు చేసిన భవిత కేంద్రాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడ భాష నేర్పించడం, వినికిడి శిక్షణ, ఫిజియోథెరపి వంటివి చేయించడం ద్వారా దివ్యాంగులు క్రమంగా లోపాలను అధిగమించేలా చేయడం ప్రధాన ఉద్దేశం. సిబ్బంది ఈనెల 10 నుండి సమ్మె చేపడుతుండటంతో ఆయా కేంద్రాలు మూతపడి దివ్యాంగుల సేవలకు దూరమవుతున్నారు. సమ్మె ఎప్పటికి పూర్తవుతుందో...? కేంద్రాలు ఎప్పుడు తెరుచుకుంటాయో నని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు సిఎం ఇచ్చిన హామీ మేరకు తమ యొక్క ఉద్యోగాలను రెగ్యూలర్ చేయాలని సమ్మె చేయడం జరుగుతుంది. సమ్మెలో భాగంగా జీవో కాఫీ వచ్చేవరకు విధుల్లో చేరేది లేదని పూర్తిస్థాయిలో సమ్మెకు దిగారు. మా పనులు చేయొద్దు మా పొట్ట కొట్టోదంటూ ఉపాధ్యాయులు ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడం లేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అందరిని రెగ్యూలర్ చేయాలని మండల సమగ్రశిక్ష ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

### గుండాల షిరిడి సాయిబాబా ఆలయంలో

## 18వ వార్షికోత్సవం



గుండాల, మేజర్‌న్యూస్ : గుండాల మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో ఉదయం ఆరు గంటలకు అభిషేకం అనంతరం హెూమం వేద పండితుల మంథోత్సవాలతో హెూమ కార్యక్రమం నిర్వహించిన అనంతరం వేద పండితులు శ్రీనివాస్ శర్మ అర్చక బృందం చే సామూహిక సత్యసాయి వ్రతాలు ఘనంగా నిర్వహించారు అనంతరం మధ్యాహ్న హారతి పాటు పూర్ణాహుతితో కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు భక్తి భావం కలిగి ఉన్నప్పుడే చెడుదారులకు వెళ్లారని ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని అన్నారు దాతల సహకారంతో 18 సంవత్సరాలుగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని దీంతోపాటు ఈ దేవాలయంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఇలాంటి వార్షికోత్సవ నిర్వహించుకోవడం ఇక్కడి ప్రజల ఐక్యతకు నిదర్శమని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాపకృష్ణారెడ్డి, గార్లపాటి సోమిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు జువారి కృష్ణయ్య, పొడిచేటి వెంకన్న, ఆవుల సురేందర్, రామచంద్రు, నాంద్ర సిద్ధారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

### బాలిక చదువు

## కుటుంబానికి వెలుగు






మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భారత దేశంలో బాలికలు చదివినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్ అన్నారు. శనివారం వారు తన కార్యాలయ ఆవరణంలో పూరి పడాయి - దేశ్‌కి భళాయి గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బెంగళూరుకు చెందిన చైల్డ్ రైట్ అండ్‌యు, ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థలను ఆయన అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని అన్నారు. లింగ వివక్షత చూపించకుండా తల్లిదండ్రులు ఆడపిల్లలను ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటికీ కొన్ని గ్రామాలలో ఆడపిల్లల చదువును కొంతమంది ప్రోత్సహించడం లేదని వారు తెలిపారు. బాధ్యతాయులైన పౌరులు, స్వచ్ఛంధ సంస్థల ద్వారా తల్లిదండ్రులకు బాలిక చదువుపై అవగాహన కల్పించా లన్నారు. సృష్టికి మూలం మహిళలు వారిపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. బాలికల చదువు ఇంటికి వెలుగు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ మునగాల కృష్ణారెడ్డి, డిప్యూటీ తాహాసిల్దార్ తారకరామాన్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, పోలీసు అధికారులు శిరీష, గీత, కాంగ్రెస్ నాయకులు బిచ్చు నాయక్, మర్రిగూడ సీనియర్ పాత్రికేయులు మహేశ్వరం సతీష్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, సూర్య రిపోర్టర్ గొట్టిముక్కుల ప్రకాష్, బీఆర్ఎస్ యూత్ నాయకులు వనమాల మహేష్, బొమ్మిడి బిక్షం పాల్గొన్నారు.

### ఘనంగా జాతీయ

## పెన్షనర్ల దినోత్సవం



కోదాడ, మేజర్‌న్యూస్ : విశ్రాంత ఉద్యోగులు సమాజంలో ఉన్నత స్థానాన్ని గౌరవంగా జీవించేందుకు నకారా చేసిన కృషి చిరస్మరణీయమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. శనివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా సంఘ సభ్యుల అందరితో కలిసి నకారా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలందించి వారికి పెన్షన్ లేకపోవడం సరికాదని భావించి తన కర్తవ్యంగా, బాధ్యతగా న్యాయస్థానానికి వెళ్లి పెన్షన్ తీసుకువచ్చేందుకు నకార చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. ప్రభుత్వం పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం 70 సంవత్సరాలు నిండిన వారితోపాటు, సంఘ భవనానికి ఆర్థిక సహాయం అందించిన వారికి, డిసెంబర్ నెలలో పుట్టినరోజు జరుపుకునే పెన్షనర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, కోదాడ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరావు, సెక్రటరీ రఘువర ప్రసాద్, విద్యాసాగర్, అమృతా రెడ్డి, పొట్ట జగన్మోహన్, ఖాలీల్ అహ్మద్, భ్రమరాంబ, శోభా రాణి, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్స్ పాల్గొన్నారు.